సరైన నిర్ణయమేనా?

మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలో ఆపరేషన్స్ ఇంజినీర్‌గా 12 ఏళ్ల అనుభవం ఉంది. మెకానికల్ ఇంజినీరింగ్ డిప్లొమా చేశాను. ఎస్‌సీఎం రంగంలో ప్రవేశించేందుకు సర్టిఫికెట్ కోర్సులు చేయాలనుంది. నిర్ణయం సరైనదేనా? - ఎస్.రవిశంకర్

■ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలో మీరు ఆపరేషన్స్ ఇంజనీర్‌గా పనిచేసిన కాలంలో మెటీరియల్స్ మేనేజ్‌మెంట్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, క్వాలిటీ మేనేజ్‌మెంట్ లాంటి వివిధ అంశాలపై అవగాహన పొంది ఉంటారు. ఇప్పుడు మీరు సప్లై చైన్ మేనేజ్‌మెంట్ (ఎస్‌సీఎం) రంగంలోకి వెళ్లాలనుకోవడం సరైన నిర్ణయమే. ఎస్‌సీఎంకు సంబంధించిన ప్రొక్యూర్‌మెంట్, వేర్ హౌసింగ్, రవాణా, పంపిణీ లాంటి వివిధ విభాగాలతో మీరు పరోక్షంగా పనిచేస్తూనే ఉండివుంటారు. ఈ రంగాలతో ఉన్న పరిచయం, ప్రావీణ్యం మీరు మెరుగైన సప్లై చైన్ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్‌గా రూపుదిద్దుకోవడానికి తోడ్పడతాయి.

సర్టిఫికేషన్ కోర్సుల విషయానికొస్తే- ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఎంఐటీ, మిషిగన్ యూనివర్సిటీలు సప్లై చైన్ మేనేజ్‌మెంట్‌లో వివిధ కోర్సులు అందిస్తున్నాయి. అమెరికన్ ప్రొడక్షన్ అండ్ ఇన్వెంటరీ కంట్రోల్ సొసైటీ (ఏపీఐసీఎస్).. సర్టిఫైడ్ సప్లై చైన్ ప్రొఫెషనల్ (సీఎస్‌సీపీ) కోర్సునూ, అమెరికన్ సొసైటీ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్.. సర్టిఫైడ్ ప్రొఫెషనల్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ (సీపీఎల్ఎస్)నూ, ఇన్‌స్టిట్యూట్ ఫర్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్.. సర్టిఫైడ్ ప్రొఫెషనల్ ఇన్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ (సీపీఎస్ఎం)నూ అందిస్తున్నాయి. వీటితో పాటు కోర్స్ ఎరా, ఎడెక్స్, యుడెమీ, ఎన్‌పీటెల్, స్వయం లాంటి ఆన్‌లైన్ అభ్యాస వేదికల్లో కూడా ఈ కోర్సులు చేసే అవకాశం ఉంది.

– ప్రొ. వెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

దాదాపు సంస్థలన్నింటికీ దిక్సూచిలా బిజినెస్ అనలిటిక్స్ ఆవిర్భవిస్తోంది. మనుషులకు ఆక్సిజన్ మాదిరిగా ఇది వ్యాపార సంస్థలకు ఊపిరి పోస్తోంది. సమాచారం (డేటా) ఉపయోగించి.. విశ్లేషణ, నిర్ణయాలు తీసుకోవడం, మేటి వ్యూహాలు అమలు చేయడంలోనూ అనలిటిక్స్ అస్త్రంగా మారింది. ఇప్పుడిది ఆధునిక కాలంలో శక్తిమంతమైన ఉద్యోగాల్లో ఒకటిగా పరివర్తనం చెందుతోంది. అందువల్ల ఈ సాంకేతికతపై పట్టున్నవారు మేటి కొలువుల బాట పట్టడం సులువే. పేరున్న సంస్థలెన్నో బిజినెస్ అనలిటిక్స్ కోర్సును యూజీ, పీజీ స్థాయుల్లో ప్రత్యక్షంగా, ఆన్‌లైన్‌లోనూ అందిస్తున్నాయి.

బిజినెస్ అనలిటిక్స్‌లో విభిన్న కోర్సులు

అద్భుత కెరియర్.. అందిపుచ్చుకుంటారా?

సంస్థల రోజువారీ వ్యాపార కార్యకలాపాలు మెరుగుపరచడం, వినియోగదారులను మరింత సమగ్రంగా అర్థం చేసుకోవడం, ప్రస్తుతం జరుగుతోన్న వర్తకం ఆధారంగా భవిష్యత్తును అంచనా వేయడం, అందుకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం, ప్రణాళికలు రూపొందించుకోవడం, సంస్థ పనితీరు, వృద్ధిని తెలుసుకోవడం, ట్రెండ్స్ పసిగట్టడం, వాటిద్వారా కొత్త వ్యూహాలు రచించడం.. ఇవన్నీ బిజినెస్ అనలిటిక్స్‌తో సులువవుతున్నాయి. వినియోగదారుల అవసరాలు, అభిరుచులను విశ్లేషించి, కాచి వడపోసి సంస్థల ముందు ఉంచుతోంది బిజినెస్ అనలిటిక్స్ ప్రావీణ్యం. పెద్దమొత్తంలో ఉన్న సమాచారం నుంచి.. సారాన్ని గ్రహించి, వ్యాపార వ్యూహాలకు దశనూ, దిశనూ అనలిటిక్స్ నిర్దేశిస్తున్నాయి. ప్రస్తుతం ఈ రంగంలో సమర్థులకు మేటి అవకాశాలు దక్కుతున్నాయి. భవిష్యత్తులోనూ అనలిటిక్స్‌లో పట్టున్నవారికి గిరాకీ పెరుగుతుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. అందువల్ల ఆసక్తి ఉన్నవారు ప్రావీణ్యాన్ని పొందితే ఆకాశమే హద్దుగా దూసుకుపోవచ్చు. భారతదేశం ఈ విభాగంలో ప్రపంచ హబ్‌గా మారుతోంది.

బిజినెస్ అనలిటిక్స్‌ని ముఖ్యంగా 4 రకాలుగా వర్గీకరించవచ్చు.

డిస్క్రిప్టివ్ అనలిటిక్స్: సంస్థలకు సంబంధించి గత, ప్రస్తుత పరిస్థితులను తెలుసుకోవడానికి ఈ నైపుణ్యాన్ని ఉపయోగిస్తారు.

డయాగ్నోస్టిక్ అనలిటిక్స్: గతంలో, ప్రస్తుతం సాధించిన ప్రగతికి కారణాలను తెలుసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది.

ప్రెడిక్టివ్ అనలిటిక్స్: టూల్స్ సాయంతో, ఫలితాలు అంచనా వేయడానికి దీన్ని ఉపయోగిస్తారు.

పర్‌స్పెక్టివ్ అనలిటిక్స్: వర్తకం ప్రగతి పథంలో దూసుకుపోవడానికి సరైన సొల్యూషన్లను అందిస్తుంది.

ఈ నైపుణ్యాలతో..

అనలిటిక్స్‌లో పట్టు పెంచుకోవడానికి.. క్వాంటిటేటివ్, అనలిటికల్, కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ప్రోగ్రామింగ్, స్టాటిస్టికల్, మ్యాథ్స్, మెషిన్ లెర్నింగ్, డేటా విజువలైజింగ్ నైపుణ్యాల అవసరం. ఆసక్తి, సమస్యను అర్థం చేసుకునే పరిజ్ఞానం, సాంఖ్యకశాస్త్రంపై పట్టుండాలి. విశ్లేషణ సామర్థ్యం తప్పనిసరి. లాజిక్ (తర్కం), ఇంటర్ పర్సనల్ స్కిల్స్ పనికొస్తాయి. సేకరించిన సమాచారాన్ని విశ్లేషించడం అనలిస్ట్ ప్రధాన విధి. వాటి ఆధారంగా నివేదికలు తయారుచేయాలి. ఇందులో గ్రాఫ్‌లు, చార్టులు, డ్యాష్‌బోర్డులు, ఇన్ఫోగ్రాఫిక్స్ ఉపయోగించాలి. వీటిని చూసేవాళ్లు సులువుగా అర్థంచేసుకునేలా, ఒక అభిప్రాయానికి వచ్చేలా చేయగలగాలి. ఎస్‌క్యూఎల్ డేటాబేస్‌పై అవగాహన ఉండాలి. హడూప్, పైతాన్, ఆర్, ఎస్ఏఎస్, శ్వాట్, రేషనల్ రిక్వజిట్ ప్రొ.. మొదలైన టూల్స్‌పై పట్టుంటే బాగా రాణించగలరు.

మేటి విద్యా సంస్థలు

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ), కోల్‌కతా; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఖరగ్‌పూర్; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), కోల్‌కతా ఈ మూడు సంస్థలూ కలిసి పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలిటిక్స్ కోర్సును రెండేళ్ల వ్యవధితో అందిస్తున్నాయి. వీటిలో ప్రవేశానికి ప్రకటన వెలువడింది. ప్రపంచ స్థాయి మేటి బిజినెస్ అనలిటిక్స్ కోర్సుల్లో ఇదొకటి. ఒక్కో సంస్థలో 6 నెలలు చదువుకుంటారు. చివరి 6 నెలలు ఇంటర్న్‌షిప్ ఉంటుంది. అనలిటిక్స్ సంబంధిత సాంకేతికాంశాలు ఐఐటీలోనూ, అనలిటిక్స్ సంబంధిత స్టాటిస్టిక్స్, మెషిన్ లెర్నింగ్ థియరీని ఐఎస్ఐలో, అనలిటిక్స్ అనువర్తనాలను ఐఐఎంలో నేర్పుతారు.

60 శాతం మార్కులతో బీటెక్/ ఎంటెక్/ ఎమ్మెస్సీ/ ఎంకాం/ ఎంబీఏ పూర్తిచేసుకున్నవారు అర్హులు. ప్రస్తుతం వీటిలో చివరి ఏడాది కోర్సులు చదువుతోన్న విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్షలో ప్రతిభ, ఇంటర్వ్యూ, ఇంటర్మీడియట్/ ప్లస్2లో సాధించిన మార్కులు, పని అనుభవం.. వీటికి కొన్నేసి పాయింట్లు కేటాయించి కోర్సులోకి ఎంపిక చేస్తారు.

ఆసక్తి ఉన్నవారు ఫిబ్రవరి 6 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మాక్ టెస్టు మార్చి 9, 10 తేదీల్లో రాసుకోవచ్చు. మార్చి 17న కంప్యూటర్ బేస్డ్ పరీక్ష నిర్వహిస్తారు. హైదరాబాద్, విశాఖపట్నంలో పరీక్ష కేంద్రాలున్నాయి. మే 11, 12 తేదీల్లో ఇంటర్వ్యూలు ఉంటాయి. 60 మందికి అవకాశం కల్పిస్తారు. గత ఏడాది కోర్సు పూర్తిచేసుకున్న విద్యార్థులకు గరిష్ఠంగా రూ.50 లక్షలు, సగటున రూ.30 లక్షల వార్షిక వేతనం దక్కింది.

పరీక్ష ఎలా?

150 మార్కులకు దీన్ని నిర్వహిస్తారు. 50 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు 3 మార్కులు. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. వెర్బల్ ఎబిలిటీ నుంచి 15, లాజికల్ రీజనింగ్ 5, డేటా ఇంటర్‌ప్రెటేషన్ అండ్ డేటా విజువలైజేషన్ 5, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 25 ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి 3 గంటలు. సిలబస్, పూర్తి వివరాలకు http://www.pgdba.iitkgp.ac.in/ చూడవచ్చు.

- బిట్స్, పిలానీ ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సులో ప్రవేశానికి ప్రకటన వెలువడింది. ఫిబ్రవరి 19లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలతో అవకాశం కల్పిస్తారు.
- హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సు అందిస్తోంది.
- యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ స్టడీస్, దేహ్రాదూన్‌లో ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సు చదువుకోవచ్చు.
- అమేథీలోని రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం టెక్నాలజీస్ ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సు రెండేళ్ల వ్యవధితో నడుపుతోంది.
- పలు ఐఐఎంలు ప్రత్యేకంగా ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సు అందిస్తున్నాయి. క్యాట్ స్కోరు లేదా సంస్థ నిర్వహించే పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలతో అవకాశం కల్పిస్తున్నాయి.
- సింబయాసిస్, మణిపాల్, గ్రేట్ లేక్స్, ఐటీఎం, ఎక్స్ఐఎంఈ, గీతం.. ఇలా ఎన్నో సంస్థలు బిజినెస్ అనలిటిక్స్ కోర్సు అందిస్తున్నాయి. ఏదైనా డిగ్రీ విద్యార్హతతో వీటిలో చేరవచ్చు. దాదాపు సంస్థలన్నీ పరీక్ష, జీడీ, ఇంటర్వ్యూలతో ప్రవేశం కల్పిస్తున్నాయి.
- ఐండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్‌లోనూ ఈ కోర్సు అందుబాటులో ఉంది.
- బిట్స్ పిలానీ, శాస్త్ర - తంజావూర్, మణిపాల్ అకాడెమీ.. తదితర సంస్థలు ఎమ్మెస్సీ బిజినెస్ అనలిటిక్స్ కోర్సునూ అందిస్తున్నాయి.

యూజీలోనూ..

ఎన్నో సంస్థలు యూజీ స్థాయిలోనే బిజినెస్ అనలిటిక్స్ చదువుకునే అవకాశం కల్పిస్తున్నాయి. బీబీఏలో భాగంగా దీన్ని అందిస్తున్నాయి. ఇంటర్మీడియట్ అన్ని గ్రూపుల విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. బిజినెస్ స్కూళ్లు, ప్రైవేటు విద్యా సంస్థలు యూజీ కోర్సులకు పేరొందాయి. గీతం, కేఎల్‌యూ, విశ్వవిశ్వాని, నార్సీమెంజీ, సింబయాసిస్, విట్, సెయింట్ జోసెఫ్.. తదితర సంస్థల్లో చదువుకోవచ్చు.

ఆన్‌లైన్‌లోనూ..

కోర్స్‌ఎరా, సింప్లీలెర్న్, అప్‌గ్రేడ్, గ్రేట్ లెర్నింగ్...ఇలా పలు బోధన సంస్థలు వివిధ విశ్వవిద్యాలయాలు, కార్పొరేట్ కంపెనీలతో కలిసి ఆన్‌లైన్ కోర్సులు నడుపుతున్నాయి. ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేట్లు వీటిలో చేరవచ్చు.

హోదాలెన్నో..

బిజినెస్ అనలిస్ట్: డేటా అనలిస్ట్ నుంచి సమాచారాన్ని స్వీకరించి, దానికి అనుగుణంగా వ్యాపార నిర్ణయాలు తీసుకుంటారు. మార్పులు చేపడతారు.

కస్టమర్ బిహేవియర్ అనలిస్ట్/ మార్కెట్ రిసెర్చ్ అనలిస్ట్: సంస్థ వద్ద ఉన్న వినియోగదారుల సమాచారం ఆధారంగా వీరు కొనుగోళ్లను పరిశీలిస్తారు. ఏ ఉత్పత్తికి డిమాండ్ ఎక్కువగా ఉందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచడం, దుకాణాలకు చేరవేయడం, నిల్వ చేయడం మొదలైన పనులు వీరి ఆధ్వర్యంలో జరుగుతాయి.

ఆపరేషన్స్ అనలిస్ట్: సంస్థలో వివిధ విభాగాల్లో జరుగుతోన్న పనులు గమినిస్తారు. రోజువారీ సమస్యలను పరిశీలిస్తారు. శాఖలవారీ మెరుగైన పనితీరు కోసం సూచనలు అందించి, సమస్యలకు పరిష్కారాలు కనుక్కుంటారు.

సప్లై చెయిన్ అనలిస్ట్: ఉత్పత్తులన్నీ అందుబాటులో ఉండేలా చూస్తారు. వినియోగదారులు కోరుకున్న వెంటనే వారికి ఉత్పత్తి లభించేలా చేస్తారు.

రిసెర్చ్ అనలిస్ట్: సమస్యలను విశ్లేషిస్తారు. వినియోగదారులు, స్టేక్ హోల్డర్ల సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారాలు చూపుతారు. డొమైన్ నిపుణులుగా సంస్థలో గుర్తింపు పొందుతారు.

రిస్క్ అనలిస్ట్: సమాచారాన్ని విశ్లేషించి, కంపెనీ ఆర్థిక పరిస్థితులపై ప్రతికూల ప్రభావం ఏమైనా ఉంటే గమనిస్తారు. నష్టం జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకుంటారు. సంస్థ ఆర్థిక పుష్టికి తోడ్పడతారు.

ఇవే కాకుండా...పోర్ట్ పోలియో అనలిస్ట్, క్యాంపెయిన్ అనలిస్ట్, హెచ్ఆర్ / పీపుల్ అనలిస్ట్, ప్రైసింగ్ అనలిస్ట్, ఫైనాన్షియల్ అనలిస్ట్, సెక్యూరిటీ అనలిస్ట్, వెబ్ అనలిస్ట్, స్టాటిస్టికల్ అనలిస్ట్, సీఆర్ఎం అనలిస్ట్, ఎస్క్యూఎల్ అనలిస్ట్.. తదితర హోదాలతో సంస్థల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించవచ్చు.

కెరియర్ గ్రాఫ్

ప్రారంభంలో అనలిస్ట్ హోదాతో విధులు నిర్వర్తిస్తారు. నాలుగేళ్ల అనుభవంతో సీనియర్ అనలిస్ట్ కావచ్చు. ఎనిమిదేళ్ల అనుభవం ఉన్నవారు లీడ్ అనలిస్ట్, పన్నెండేళ్ల అనుభవంతో మేనేజర్ హోదాతో అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. పరిజ్ఞానంతోపాటు నాయకత్వ లక్షణాలు, బృంద నిర్వహణ నైపుణ్యాలు ఉన్నవారికి తక్కువ వ్యవధిలోనే పదోన్నతులు సాధ్యమవుతాయి. ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ విభాగాల్లో బిజినెస్ అనలిస్ట్ హోదాతో ఉద్యోగాలు ఎక్కువగా ఉంటాయి. ఈ రంగాల్లో వేతనాలు సైతం పెద్ద మొత్తంలో దక్కుతాయి.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

మంగళూరు రిఫైనరీలో ..

కర్ణాటక రాష్ట్రం మంగళూరులోని ఓఎన్‌జీసీ అనుబంధ సంస్థ- మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్ (ఎంఆర్‌పీఎల్) ఈ2 గ్రేడులో 27 అసిస్టెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఖాళీల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

విభాగాలు: కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్.

అర్హత: సంబంధిత ఇంజినీరింగ్ విభాగంలో బీఈ/ బీటెక్/ బీఎస్సీతో పాటు గేట్ 2023 స్కోరు.

వయసు: 27 సంవత్సరాలు మించకూడదు.

దరఖాస్తు రుసుము: రూ.118 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది).

ఎంపిక: గేట్-2023 మార్కులు, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తు ముగింపు తేదీ: 10/02/2024.

వెబ్‌సైట్: https://www.mrpl.co.in/careers

అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు

మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్ (ఎంఆర్‌పీఎల్) 4 అసిస్టెంట్ ఇంజినీర్ ఖాళీల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

విభాగాలు: ఫైర్, సెక్రటేరియల్, సేఫ్టీ.

అర్హత: పోస్టును అనుసరించి డిగ్రీ (ఫైర్/ఫైర్ అండ్ సేఫ్టీ), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియాలో అసోసియేట్ మెంబర్‌షిప్, డిగ్రీతో పాటు ఇండస్ట్రియల్ సేఫ్టీలో పీజీ డిప్లొమా.

వయసు: 27 సంవత్సరాలు మించకూడదు.

దరఖాస్తు రుసుము: రూ.118 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది).

ఆన్‌లైన్ దరఖాస్తు ముగింపు తేదీ: 10/02/2024.

వెబ్‌సైట్: https://www.mrpl.co.in/

వాక్‌ఇన్

డీఎంఎస్ఆర్‌డీఈలో..

కౌన్పూర్‌లోని డిఫెన్స్ మెటీరియల్స్ అండ్ స్టోర్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (డీఎంఎస్ఆర్‌డీఈ)- తాత్కాలిక ప్రాతిపదికన 5 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- రిసెర్చ్ అసోసియేట్‌షిప్: 01
- జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్: 04

అర్హతలు: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ, నెట్/ గేట్ స్కోరు.

వయసు: రిసెర్చ్ అసోసియేట్‌షిప్‌కు 35 ఏళ్లు, జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్‌కు 28 సంవత్సరాలు మించకూడదు.

వేతనం: నెలకు రిసెర్చ్ అసోసియేట్‌షిప్‌కు రూ.67,000, జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్‌కు రూ.37,000.

ఇంటర్వ్యూ తేదీ: 24-01-2024.

ప్రదేశం: డీఎంఎస్ఆర్‌డీఈ ట్రాన్సిట్ ఫెసిలిటీ, జీటీ రోడ్, కాన్పుర్.

వెబ్‌సైట్: https://www.drdo.gov.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఈక్విటీ అనలిటిక్స్

సంస్థ: టీమ్ వర్క్ ఫైనాన్షియల్ సొల్యూషన్ సర్వీసెస్ **స్టైపెండ్:** నెలకు రూ.2,500
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఫైనాన్షియల్ లిటరసీ, ఎంఎస్-ఆఫీస్, స్టాక్ ట్రేడింగ్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/d1e368

ఫైనాన్స్

సంస్థ: వన్స్ ఓన్ ఫైనాన్సర్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: అకౌంటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, స్టాక్ ట్రేడింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b575f7

యార్డ్‌స్టిక్ సంస్థలో...

1. ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: అమెజాన్ వెబ్ సర్వర్, జావా స్క్రిప్ట్, మీన్/మెర్న్ స్టాక్, నెక్ట్స్.జేఎస్
☛ internshala.com/i/c8b3b5

2. ఏఐ డెవలప్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: పైతాన్ నైపుణ్యం
☛ internshala.com/i/2424f5

3. సోషల్ మీడియా

స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: కాన్వా, కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/056236

4. టెక్నికల్ స్క్రిప్ట్ రైటింగ్

స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c9e8f1

5. బిజినెస్ డెవలప్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/11c717

6. వీడియో ఎడిటింగ్

స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: ఆడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/54da0b

కంటెంట్ క్రియేషన్ (ఎకనామిక్స్)

సంస్థ: హైక్‌వైజ్ **స్టైపెండ్:** నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: కంటెంట్ రైటింగ్, ఎకనామెట్రిక్స్, ఎకనామిక్స్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, గూగుల్ వర్క్‌స్పేస్, సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6e4198

కాల్‌క్యులస్

సంస్థ: హిజ్ ఎకాడెమియా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ **స్టైపెండ్:** నెలకు 400-450 యూఎస్ డాలర్లు
దరఖాస్తు గడువు: జనవరి 23
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, కాలిక్యులస్, కంప్యూటర్, ఇంటర్నెట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/a97508

ఆయిల్ ఇండియాలో ఉపాధి అవకాశాలు

అస్సాంలోని ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్) 102 గ్రేడ్-ఏ, బీ, సీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, ప్రొఫిషియన్సీ టెస్ట్/ స్కిల్ టెస్ట్/ ధ్రువపత్రాల పరిశీలన/ వైద్య పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

గ్రేడ్-సీ అభ్యర్థుల ఎంపిక రెండు దశల్లో జరుగుతుంది. ఫేజ్-1లో కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 100 మార్కులు. దీంట్లో జనరల్ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి. ఫేజ్-2లో పర్సనల్ ఇంటర్వ్యూకు 15 మార్కులు. ఇది అర్హత పరీక్ష మాత్రమే.

- గ్రేడ్-బీ అభ్యర్థులకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ 100 మార్కులకు ఉంటుంది. దీంట్లో జనరల్ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి. ఫేజ్-2లోని పర్సనల్ ఇంటర్వ్యూకు 15 మార్కులు. ఇది అర్హత పరీక్ష మాత్రమే.
- కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) వ్యవధి గంటన్నర. రాత పరీక్షలో అర్హత సాధించిన వారిని 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు.
- సీబీటీలోని ప్రశ్నలు సిలబస్ ఆధారంగా ఉంటాయి. కాబట్టి చదివిన సబ్జెక్టులోని ముఖ్యాంశాలపై గట్టి పట్టు సాధించాలి.
- గ్రేడ్-ఏలోని పోస్టుకు ఫేజ్-1లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. జనరల్ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధించాలి. దీంట్లో అర్హత సాధించినవారిని 1:2 నిష్పత్తిలో స్కిల్ టెస్ట్‌కు ఎంపిక చేస్తారు. గ్రేడ్-2లోని ప్రొఫిషియన్సీ టెస్ట్/ స్కిల్ టెస్ట్‌లో 100 మార్కులకు 50 మార్కులు సంపాదించాలి. స్కిల్ టెస్ట్ అనేది అర్హత పరీక్ష మాత్రమే.
- ఇంటర్వ్యూ సమయంలో ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ప్రాథమికంగా అర్హత సాధించిన అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తుది ఎంపికచేస్తారు.
- ఎంపికైన అభ్యర్థులను దేశంలోని ఐఓఎల్ యూనిట్లలో ఎక్కడైనా నియమిస్తారు. బదిలీలూ ఉంటాయి.
- ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ/ పీడబ్ల్యూబీడీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రిజర్వేషన్లు/ సడలింపులు ఉంటాయి.

ఎవరు అర్హులు? ఎన్ని ఖాళీలు?

గ్రేడ్–సి:

సూపరింటెండింగ్ మెడికల్ ఆఫీసర్ (ఆర్థోపెడిక్స్): 1. ఎంఎస్ ఆర్థోపెడిక్స్ చేసివుండాలి. గరిష్ఠ వయసు 40 ఏళ్లు.

సూపరింటెండింగ్ మెడికల్ ఆఫీసర్ (రేడియాలజీ): 1. ఎండీ రేడియో డయాగ్నోసిస్ పూర్తిచేయాలి. గరిష్ఠ వయసు 37 సంవత్సరాలు.

సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎన్విరాన్‌మెంట్): 2. ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ డిగ్రీ 65 శాతం మార్కులతో పాసవ్వాలి/ ఏదైనా ఇంజినీరింగ్ డిగ్రీ పాసై నాలుగేళ్ల అనుభవం ఉండాలి. గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.

గ్రేడ్–బి:

సీనియర్ ఆఫీసర్ (కెమికల్): 2. కెమిస్ట్రీలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిగ్రీ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. గరిష్ఠ వయసు 29 ఏళ్లు.

సీనియర్ ఆఫీసర్ (ఎలక్ట్రికల్): 10. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిగ్రీ 65 శాతం మార్కులతో పాసవ్వాలి. గరిష్ఠ వయసు 27 సం.

సీనియర్ ఆఫీసర్ (ఫైర్ అండ్ సేఫ్టీ): 11. ఫైర్ అండ్ సేఫ్టీ ఇంజినీరింగ్ 65 శాతం మార్కులతో పాసవ్వాలి. గరిష్ఠ వయసు 27 ఏళ్లు.

సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ / సీనియర్ ఇంటర్నల్ ఆడిటర్: 11. ఐసీఏఐ/ ఐసీఎంఏఐలో అసోసియేట్ సభ్యుడై ఉండాలి. గరిష్ఠ వయసు 29 సం.

సీనియర్ ఆఫీసర్ మెకానికల్: 41. మెకానికల్ ఇంజినీరింగ్ డిగ్రీ 65 శాతం మార్కులతో పాసవ్వాలి. గరిష్ఠ వయసు 27 ఏళ్లు.

**సీనియర్ ఆఫీసర్ (ఇన్‌ఫర్మేషన్ టెక్